

## ఓరుగల్లు ఒడిలో...

# పాండవుల గుట్ట


కానుగంటి మధూకర్

సీనియర్ జర్నలిస్ట్

ఓరుగల్లు ఒడిలో ప్రసిద్ధ పర్యాటక కేంద్రం

# పాండవుల గుట్ట


## కానుగంటి మధూకర్

సీనియర్ జర్నలిస్ట్



**వాసిరెడ్డి పబ్లికేషన్స్**

బి-2, టెలికాం క్వార్టర్స్, కొత్తపేట,

హైదరాబాద్ - 500 060

ఫోన్: 9000528717

**PANDAVULA GUTTA**

**- KANUGANTI MADHUKAR**

© Author

**ISBN: 978-81-924128-3-2**

**Price: Rs. 51**

*First Edition:* **22 December 2012**

*On the occasion of Kakatiya Festival*

*For copies:*
Kanuganti Madhukar,
Senior Journalist
H.No. 20-451/1, Mamatha Nagar,
P ARKAL- 506 164, Warangal Dt.,
Phone: 9866165516
*email:* kanuganty@gmail.com

*Cover Design and Layout:*
**A. Tirupatayya**

*Printed at:*
**Om Sai Graphics,**
Narayanaguda, Hyderabad

# అంకితం



జన్మనిచ్చిన తండ్రి కీర్తిశేషులు
కానుగంటి సాంబమూర్తి గారికి
కృతజ్ఞతలతో అంకితం

శ్రీశ్రీశ్రీ సద్గురు శివానందమూర్తి గారి ఆశీస్సులతో...



# విశిష్ట రేఖా చిత్రాలు

భారతదేశంలో వున్న బృహత్ శిలాయుగపు సమాధులలో భిన్నమైన సమాధులు (డాల్‌మైన్స్), మరియు అట్టి సమాధుల లోపల శవపేటికలు, సమాధుల ఎదురుగా మానవాకృతితో చెక్కబడిన శిలలను వరంగల్ జిల్లాతో పాటు పలు ప్రాంతాలలో కనుగొనడమైనది. 1900 సంవత్సరమునందు వరంగల్ జిల్లా రేగొండ మండలంలోని తిరుమలగిరి గ్రామ సమీపానగల రావులపల్లి పరిసర ప్రాంతములోని పాండవుల గుట్టలో రేఖాచిత్రములు కనుగొనడము జరిగినది.

పాండవుల గుట్టయందు ఏదురు పాండవులు, పంచపాండవులు, కుంతిదేవి లేదా గొంతెమ్మ గుహలలో ప్రాచీన శిలాయుగపు వర్ణచిత్రాలు కలవు. వీటిలో ఏదురు పాండవులు అనబడే కొండచెరియలో జింకలు, చేపలు, తాబేలు, కప్ప, చిలుక, సీతాకోకచిలుక, ఎలుగుబంటు, పెద్దపులి, ముళ్లపంది, నెమలి, బల్లి, కొండెంగ మొదలగు జంతువులు, మానవాకృతులు మరియు రేఖాచిత్రములు ఎరుపు వర్ణములో చిత్రీకరించబడినవి.

గొంతెమ్మ గుట్ట కొండచరియ యందు ఎరుపు వర్ణములో హస్త ముద్రలు గధా యుద్ధము చేయుచున్న వీరులను చిత్రీకరించబడినవి. ఇచ్చట రాష్ట్ర కూట కాలానికి చెందిన(అనగా 9-10 శతాబ్దము) "శ్రీ ఉత్పత్తి పిడుగు" శాసనము మూడు పంక్తులలో కలదు.

పాండవుల గుట్ట ప్రాంతములో 'పంచపాండవులు' అనబడే

కొండచెరియ చాలా విశాలమైనది. ఇందు పంచపాండవుల వివాహ సన్నివేశముతోపాటు శేషశాయి, గణేశుడు, శివలింగము, ఆంజనేయ, బ్రహ్మ, సరస్వతి మొదలగు చిత్రములు నాలుగు వరుసలలో చిత్రీకరించబడినవి. ఈ చిత్రములు 14-16 శతాబ్దాలకు చెందినట్టు తోచుచున్నది. పాండవుల గాథ చిత్రీకరించబడినందున ఈ గుట్టకు పాండవుల గుట్ట అని, ఈ గుహ 'పంచపాండవులు' అని వ్యవహరించబడుతున్నది. ఈ గుహలలో చిత్రీకరణ ప్రాక్ చారిత్రక యుగము నుంచి చారిత్రక మధ్య యుగము వరకు జరిగినట్టు పరిశోధనలో వెల్లడి అయినది. ఈ శిలాయుగపు వర్ణచిత్రములపై పున:చిత్రీకరణ జరిగినది. పాండవుల గుట్టలో పోతిరాజు చెలిమె, మేకల బండ, ముంగీస బండ, తుపాకుల గుండు అను ప్రాంతములు చూడదగినది.

ఇలాంటి శిలాయుగపు వర్ణచిత్రాలు ఖమ్మం, అనంతపురం, కడప, కర్నూలు జిల్లాల్లోనూ కనుగొనబడినప్పటికీ, పాండవుల గుట్టయందు గల చిత్రములు అంతకంటే ఎక్కువగా ప్రాచీనత సంతరించుకొని వుండెను.

పాండవుల గుట్ట ప్రాంతము వరంగల్-మహదేవపూర్ ముఖ్య రహదారికి అతి దగ్గరగా కలదు. కాకతీయుల కాలంలో నిర్మితమైన గణపురం కోటగుళ్లు, రామప్ప దేవాలయం, మరియు సరస్సులు ఈ ప్రాంతానికి అతి చేరువలో కలవు. కాబట్టి ఈ ప్రాంతమును అభివృద్ధి చేసిన చక్కటి పర్యాటక కేంద్రముగా ప్రసిద్ధి చెందును అని పురావస్తు శాఖ సందేశం ఇస్తోంది.

- ఎస్. ఎస్. రంగాచార్యులు

డిప్యూటీ డైరెక్టర్(రిటైర్డ్), పురావస్తు శాఖ

# నా... మాట



రేగొండ మండలం వెంకటేశ్వరపల్లిలో 1971 ఆగస్టు 3న జన్మించిన నేను.. సమీపంలోని ఆ గుట్టలను దూరంనుంచే చూసి బాల్యంలో ఆశ్చర్యపోయేవాడిని, ఆనందపడిపోయేవాడిని. ఎవరో దేవతలో, గ్రహాంతరవాసులో వచ్చి వరుసగా తీర్చిదిద్దినట్టున్న ఈ గుట్టలను విద్యాభ్యాసం సమయంలో తరచుగా సందర్శించాను. వాటిని దగ్గరనుంచి చూసి కూడా, అన్ని సార్లు చూసి కూడా ప్రతిసారీ అంతే ఆశ్చర్యపోయేవాడిని. చదువుకోవడానికి బడికి పోతున్నప్పుడు, ఊహ తెలిశాక కాలేజీకి వెళుతున్నప్పుడు, బతుకుతెరువుకోసం ఉద్యోగానికి హన్మకొండకు వస్తూ వెళుతూ వున్నప్పుడు... నేను రోజూ చూసే దృశ్యాలలో ఒకటి పాండవుల గుట్ట.

బాల్యం, విద్యాభ్యాసం సమయాల్లో అనేకమార్లు ఈ పాండవుల గుట్టను ఎక్కినప్పటికీ... దాని ప్రాధాన్యత పెద్దగా తెలియదు. అక్కడికి వచ్చేవాళ్లు పాయసం వండుకుంటారని, దానిని మనం కూడా జుర్రుకోవచ్చనే బాల్యపు తాపత్రయమే ఎక్కువగా వుండేది. ఆ పసిప్రాయంలోనే మా నాయన సాంబమూర్తి పై లోకాలకు వెళ్లిపోవడంతో బాల్యం అంతా ఆత్మకూరు మండలం నీరుకుళ్లలో గడిచింది. చరిత్ర ప్రధానాంశంగా ఉన్నత విద్యను అభ్యసించడం, ఆ తర్వాత వృత్తిరీత్యా జర్నలిజంలో స్థిరపడి, సామాజిక పరివర్తన చరిత్రలను సమీపంనుంచి అధ్యయనం చేయడం, వ్యాపకం రీత్యా సాంఘిక ఉద్యమాల్లో పాల్గొనడం... తదితర కారణాల వల్ల పాండవుల గుట్ట నాకు ఈనాటికీ బాల్యంనాటి అనుభూతులను, ఆసక్తిని

రేపుతూనే వుంది. పాండవుల గుట్టతో నాకు అనేక మధుర అనుభూతులు వున్నాయి. అవి నా జీవితకాలం నెమరువేసుకోదగ్గవి. అయితే ఇప్పటికీ ఒక లోటు కనిపిస్తుంది. ఆ గుట్ట నేపథ్యాన్ని ముందుగానే తెలుసుకొని, అక్కడ ఒక పూట గడిపితే కలిగే మధురమైన అనుభూతిని నేను బాల్యంలో పొందలేకపోయాను. పాండవుల గుట్ట శిఖరాగ్ర భాగంపైకి ఎక్కి, నా కంటి చూపు ఆనిన ప్రతి నేలనూ ఆనాడు తన్మయత్వంతో ఆస్వాదించలేకపోయాను.

అప్పుడు నాకు ఈ పాండవుల గుట్టపై అంత అవగాహన లేదు. దాని చారిత్రక విశిష్టతను తెలియచెప్పే పెద్దవారూ లేరు. ఆ కారణంగా నా కళ్ల ముందటి చారిత్రక ఆధారాల గురించి నేను చాలా ఏళ్లపాటు తెలుసుకోలేక పోయాను.

మనకు జన్మనిచ్చిన తల్లిని, తండ్రిని ఉగ్గుపాల వయసులోనే గుర్తించగలుగుతాం. కానీ మన తల్లిదండ్రులకు, వారి పూర్వీకులకు విజ్ఞానాన్ని, వికాసాన్ని పరంపరగా అందిస్తూ వచ్చిన సహచర మానవులు, సహచర జీవులు, సహచర పరిసరాల జ్ఞాపకాలను చాలా తేలికగా పాతరేస్తాం. పూర్వ చరిత్రపట్ల మనకు వున్న ఈ చులకన భావం చేతనే, మనకు మాత్రమే విశిష్టమైన ఆధారాలను మనం విస్మరించుతున్నాం.

ఈ నేపథ్యంలో పాండవుల గుట్టకు సంబంధించిన ప్రాథమిక సమాచారాన్ని మీ ముందు వుంచుతున్నాను. ఈ గుట్టతో నాకు ఎంతో అనుబంధం వున్నప్పటికీ, నేను అనుభవించలేకపోయిన బాల్యానుస్మృతులు అందరికీ అందుబాటులో వుండాలనే ఆకాంక్షతో అందిస్తున్నదీ పుస్తకం.

మీ ఆదరణ కోరుతూ....

- కానుగంటి మధూకర్

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=1382**

* * *